క్లుప్తంగా

కస్తూరిబాలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ముండ్లమూరు: కస్తూరిబా పాఠశాలలో ఖాళీగా ఉన్న పలు తరగతుల్లోని సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు కోరారు. ముండ్లమూరు కస్తూరిబా పాఠశాలలో ఆరో తరగతిలో 40 సీట్లు, ఏడు, ఎనిమిది తరగతుల్లో ఒక్కో సీటు చొప్పున, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ఆవుల సునీత తెలిపారు. వెబ్ సైట్‌ను సందర్శించి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

తాళ్లూరు: స్థానిక కస్తూరిబాలో 6వ తరగతిలో 40 సీట్లు, ఏడు, తొమ్మిది తరగతుల్లో ఒక్కో సీటు చొప్పున ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ సుజిత తెలిపారు. ఇంటర్ బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మార్చి 13 నుంచి ఏప్రియల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పూర్తి వివరాలకు 8515838862, 9515322063 నంబర్లను పాఠశాలల సమయాల్లో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్సై నరసింహారావు

బేస్తవారిపేట: రాజకీయ పార్టీల నాయకులు తప్పని సరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్సై నరసింహారావు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో రాజకీయ పార్టీల మండల కన్వీనర్‌లు, అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మీటింగ్‌లు పెట్టుకునేందుకు, మైక్‌లకు పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. వాహనాలను ఎలక్షన్‌కు ఉపయోగించుకునేటప్పుడు ఫిట్‌నెస్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉండాలని, ఆర్‌ఓ అనుమతితో పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య ఉంటే ట్యాంకర్లతో నీటి సరఫరా చేయడం, బోర్లు వేయాల్సి వస్తే కలెక్టర్ అనుమతితో వేయిస్తామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ఇచ్చే చిక్కీలపై స్టిక్కర్ తొలగించి ఇవ్వాలని సూచించారు. ఎంపీడీఓ పార్వతి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వెంకటయ్యకు ఎమ్మెల్యే కేపీ నివాళి



వెంకటయ్యకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో కళ్యాణి సినిమా హాల్ యజమాని తుపాకుల వెంకటయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోమవారం జంక్షన్‌లో వెంకటయ్య భౌతిక కాయానికి వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నేతలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ బూచేపల్లి

దర్శి: టీడీపీలో ఎదుగుబొదుగు లేక విసిగి వేసారి పోయిన సీనియర్ నాయకులు నీలిశెట్టి వెంకట్రావు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో ఆ పార్టీలో సోమవారం చేరారు. కృష్ణబలిజ సంఘం కార్యదర్శి నీలిశెట్టి వెంకట్రావు, ఠాగూర్‌లను శివప్రసాదరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, కుల, మత, పార్టీ, వర్గ బేధాలు చూడకుండా అందరికీ ఆ ఫలాలను అందించటం అభినందనీయమన్నారు.

సమష్టిగా కష్టించి జగనన్నను

రెండోసారి సీఎం చేసుకోవాలి

- కార్యకర్తలు సైనికుల్లా మారి ముందుకు కదలాలి
- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



ప్రజలతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి

పెద్దదోర్నాల: కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రిగా చేయాలని యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కర్నూల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. తాటిపర్తి మాట్లాడుతూ ఇప్పుడున్న అధికారాన్ని కాపాడుకోవాలంటే కార్యకర్తలే మనకు ముఖ్యమన్నారు. కార్యకర్తలు రానున్న రోజుల్లో మరింత కష్టపడి పార్టీని ముందుండి నడిపించాలని చెప్పారు. జగనన్న అందిస్తున్న 24 పైగా సంక్షేమ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అనుభవం కలిగిన నాయకులు మనకు ఎంతో మంది ఉన్నారని, వారి సేవలను మనం వినియోగించుకొని ముందుకు సాగాలన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం అంటేనే వైఎస్సార్ సీపీ అడ్డా..అని పేర్కొన్నారు.

పెద్దదోర్నాల మండలంలో ఓట్లు తక్కువైనా వైఎస్సార్ సీపీకి మెజారిటీ ఎక్కువగా వచ్చే మండలమన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో యర్రగొండపాలెంలో ఖాతా తెరిచే ప్రశ్నే లేదన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, సొసైటీ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, మండల నాయకులు చంద్రకాంత్ నాయక్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, యక్కంటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకట నారాయణ, లాలూనాయక్, సర్పంచ్‌లు వెంకట్రామయ్య, పవన్‌కుమార్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరాతో పాటు పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా..

పుల్లలచెరువు: ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని మండలంలోని రెండపల్లి గ్రామ ప్రజలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఆదివారం రాత్రి మండలంలోని రెంటపల్లిలో ఆయన పర్యటించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను చంద్రశేఖర్ దృష్టికి తీసుకు రావడంతో అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో గతంలో కంటే ఎక్కువ మెజారిటీ తీసుకొస్తామని స్థానికులు చంద్రశేఖర్‌కు హామీ ఇచ్చారు. గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ వాగ్యానాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు ఎం.సుబ్బారెడ్డి, ఎం.లాజర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, కోల్లయ్య పాల్గొన్నారు.

పథకాల అమలులో న్యాయం చేయండి

- సబ్ కలెక్టర్‌కు ఎస్టీల వినతి



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్టీలు

మార్కాపురం టౌన్: త్రిపురాంతకం మండలంలో నివసిస్తున్న తమకు న్యాయం చేయాలని పలువురు ఎస్టీలు సోమవారం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనాకు వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎరుకల, యానాది, సుగాలి, చెంచుకులాలకు చెందిన తాము 100 కుటుంబాలు ఉంటున్నాయని, అయితే కర్నూలు జిల్లాకు చెందిన కొంతమంది బీసీలు త్రిపురాంతకం మండలంలోని వివిధ గ్రామాల్లో కూలీ పనులకు వచ్చి ఎస్టీ సర్టిఫికెట్లు తీసుకుని తమకు దక్కాల్సిన పథకాలను వారు పొందుతున్నారని, విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఎ.శ్రీనివాసరావు, ఎం.తిరుపతి, నాగబూషి, నాగరాజు, చంటి, రాజారావు, నగేష్, వెంకటేశ్వర్లు తదితరులు కోరారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

- వై.పాలెం వైఎస్సార్ సీపీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి



వైఎస్సార్ సీపీ నాయకులతో మాట్లాడుతున్న వెన్నా హనుమారెడ్డి

త్రిపురాంతకం: సంక్షేమ–అభివృద్ధి ఫలాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త వెన్నా హనుమారెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను సోమవారం కలిసి ఆయన మాట్లాడారు. ఐదేళ్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను చూసిన ప్రజలంతా ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోని పార్టీ నాయకులను కలుపుకుని మండల స్థాయి నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ప్రజలు వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి చంద్రశేఖర్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల మన్ననలు పొందుతున్న చంద్రశేఖర్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

మేము సిద్ధం..మా బూత్ సిద్ధం!



సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

దొనకొండ: మండలంలోని వెంకటాపురం ఎస్సీ కాలనీ ప్రజలు మేము సిద్ధంగా ఉన్నాం.. మా బూత్ సిద్ధంగా ఉందన్నారు. ఆదివారం రాత్రి మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డిలు వెంకటాపురం గ్రామానికి వెళ్లి కాలనీ వాసులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. సంక్షేమం చూడండి, మీరు ఫ్యాను గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంకండి.. అని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

జగనన్న ప్రభుత్వంలో మహిళలకు గుర్తింపు



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పన

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని కొంగలవీడు రోడ్డు, 6,7వ వార్డుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని, గిద్దలూరులో నాగార్జునరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలను గురించి ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే కేపీ అక్క పద్మ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైస్ చైర్మన్ కాతా దీపిక, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మస్తాన్‌వలి, బండారు నిర్మలాదేవి, గుల్లా రామకృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం




ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనారాయణస్వామి



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో వెలసిన అమలక లక్ష్మీనారాయణస్వామి సప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత అమలక లక్ష్మీ నారాయణస్వామి రథోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథంలో ప్రతిష్ఠించారు. అనంతరం జవహర్‌నగర్ కాలనీలోని పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. భక్తులు రథోత్సవంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి.కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు చెంచయ్య తదితరులు పర్యవేక్షించారు.

సృజనాత్మకతకు ప్రోత్సాహం



బిజినెస్ ప్లాన్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మార్కాపురం: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు బిజినెస్ ప్లాన్ పోటీని ఏర్పాటు చేసినట్లు ఇందిరా ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థులకు బిజినెస్ ప్లాన్ పోటీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్న గొప్ప వ్యాపార ఆలోచనా విధానాన్ని వెలికితీసేందుకు పోటీలు నిర్వహించామన్నారు. నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. హెడ్ జె.సాయిబాబా ఉన్నారు.

జగనన్న ప్రభుత్వంలో మంచి జరిగితే ఓటేయండి



పొదిలి 20వ వార్డులో ప్రచారం చేస్తున్న అన్నా కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: వైఎస్సార్ సీపీ పాలనలో మంచి జరిగితేనే ఓటేయండని అడిగిన దమ్మున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆ పార్టీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. సోమవారం పొదిలిలోని 6, 20 వార్డుల్లో మాయ బజార్, ఆంధ్రబ్యాంక్ బజార్, అమ్మవారిశాల, గుద్దెటివారి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు స్థానిక నాయకులు యక్కలి శేషగిరిరావు, కొత్తూరు శ్రీనివాసరావు, భూమా రమేష్, తాతా సత్యనారాయణ, రావూరి చెంచయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు గతంలో 600 హామీలిచ్చి మోసం చేశారని, మళ్లీ ఆయనకు ఓటేస్తే నిండా ముంచుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు గుజ్జుల రమణారెడ్డి, కార్యదర్శి కొత్తపులి బ్రహ్మరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శి మందలపు శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, మాజీ ఎంపీపీ నరసింహారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్, జాకీర్, పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్, వర్షం ఫిరోజ్, రాంబాబు, మాబాషా, సింగారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించుకుందాం..



గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ, నాయకులు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీని అందరం కలిసి కట్టుగా ప్రయత్నించి గెలిపించుకుందామని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆర్యవైశ్య విభాగం నాయకులతో కలిసి సోమవారం ఆయన ప్రచారం చేశారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పలు వ్యాపారులను కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామన్నారు. మాజీ సర్పంచి శివాపురం సురేంద్రకుమార్, ఆర్యవైశ్య విభాగం నాయకులు పెండెల కిరణ్‌కుమార్, దమ్మాల జనార్దన్, గర్రె చిరంజీవి, కోటా సత్యనారాయణ, పర్చూరి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కావేటి ఈశ్వర్ నాయుడు, శ్రీకాంత్‌రెడ్డి, పెద్దవలి పాల్గొన్నారు.

జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నా..



ఎమ్మెల్యే అన్నా రాంబాబు, షంషేర్‌ను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్‌ను సోమవారం ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న నిజాయితీ, మాటతప్పని నైజం చూసి తాను 2018లో వైఎస్సార్ సీపీలో చేరి, 2019 ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచానన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మైనిరిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ షంషేర్ ఆలీ బేగ్ మాట్లాడుతూ.. మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు వైఎస్సార్ సీపీ పాలనలో న్యాయం జరిగిందని, వివిధ సామాజిక వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అండగా నిలిచారన్నారు. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్‌బాషా, రంగస్వామి గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, ఆర్యవైశ్య పట్టణకోశాధికారి రామడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



తాటిపర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

పెద్దదోర్నాల: మండలానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు తాటిపర్తి చంద్రశేఖర్ మండల కేంద్రానికి వచ్చారు. ఆయన సమక్షంలో మండలానికి చెందిన చింతలచెర్వు మల్లికార్జునరెడ్డి, యలకపాటి ఆవులయ్య, యలకపాటి సుధాకర్, కటికల సాల్మన్ రాజు, కొండెపోగు సుధీర్‌తో పాటు 15 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



మార్కాపురంలో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గంలో పదో తరగతి పరీక్షలు సోమవారం పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. మార్కాపురం పట్టణ, మండల పరిధిలో ఏర్పాటు చేసిన 12 కేంద్రాల్లో 2207 మంది విద్యార్థులకుగాను 2137 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు పర్యవేక్షించారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం పదో తరగతి పరీక్షలను సోమవారం ప్రశాంతంగా నిర్వహించింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ పాల్స్ ఏ సెంటర్, బి సెంటర్, సూర్య పబ్లిక్ స్కూల్, ముండ్లపాడు గంజీ వీరభద్రయ్య ఉన్నత పాఠశాల, ఎస్‌వీజేఆర్ కాలేజీల్లో 1313 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా అందులో 59 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్‌గా గిరిధరశర్మ వ్యవహరించినట్లు ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు.

కంభం: పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలానికి 7 పరీక్ష కేంద్రాలు కేటాయించారు. కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులకు 140 మంది హాజరయ్యారు. తురిమెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 143 మందికి 141, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 180 మందికి 179, వాసవీ విద్యానికేతన్‌లో 225 మందికి 223, సీఎల్‌ఆర్‌లో 160 మంది, న్యూ ఆల్ఫా హైస్కూల్లో 180 మందికి 180, చైతన్య స్కూల్లో 160 మందికి 159 మంది హాజరయ్యారు.

పుల్లలచెరువు: పదో తరగతి పరీక్షల్లో 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ శామ్యూల్‌జాన్ తెలిపారు. మండలంలో మొత్తం 427 మంది విద్యార్థులు పరీక్షకు హాజర కావాల్సి ఉండగా 415 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని, 12 మంది హాజరు కాలేదని పేర్కొన్నారు.

దొనకొండ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు జరిగాయి. ఏ, బీ సెంటర్లలో 495 మందికి 481 మంది హాజరయ్యారు. పరీక్షల చీఫ్ ఖాదర్ మస్తాన్, డిపార్ట్‌మెంట్ అధికారి ఎన్.బాలసుబ్రహ్మణ్యం పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

కొమరోలు: మండల కేంద్రం కొమరోలులో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష నిర్వహించగా 16 మంది గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి వెంకటరత్నం తెలిపారు. కొమరోలులో 3 పరీక్ష కేంద్రాలు ఉండగా 502 మంది విద్యార్థులకు 486 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను స్థానిక ఎస్సై మధుసూదన్‌రావు తనిఖీ చేశారు.

ముండ్లమూరు ఎస్సైగా ఆంజనేయులు

ముండ్లమూరు: ముండ్లమూరు ఎస్సైగా పి.ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నాగరాజుకు సీఐగా పదోన్నతి రావడంతో ఐజీ ఆఫీస్‌లో రిపోర్ట్ చేశారు. ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. పేకాట, కోడి పందేల స్థావరాలు, అసాంఘిక వ్యవహారాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు. అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

అన్నా రాంబాబును గెలిపించండి



మాట్లాడుతున్న డాక్టర్ మగ్బుల్ బాషా

మార్కాపురం: రాన్నున ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రముఖ వైద్యుడు, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా రాంబాబును గెలిపించుకుంటే మార్కాపురం నియోజకవర్గం, పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆటోనగర్ కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే రాంబాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు ఎమ్‌ఆర్‌కే బాషా మాట్లాడుతూ.. ఆటో నగర్‌లో యూనియన్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రసాద్, బద్రీ, వైఎస్సార్ సీపీ నేత గుంటక చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

మార్కాపురం డివిజన్

99516 02963 (మార్కాపురం)

99122 25435 (గిద్దలూరు)

Office mail : sakshiongads@gmail.com